పత్రిక ప్రకటన　　　　　　　　　　　　　　　　కాకినాడ ఆగష్టు 20, 2019

జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో వివిధ సంస్థల నుండి సోషల్ రెస్పాండ్ సర్వీసెస్ ఫండ్స్ ద్వారా మౌలిక సదుపాయాలకు కృషి చేస్తున్నట్లు కలెక్టరు డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరు తన కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులతో సిఎస్ఆర్ ఫండ్స్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని 332 సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో కనీస అవసరాల ఏర్పాట్లకు సిఎస్ఆర్ నిధులను వినియోగించే విధంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయనున్నారు. దీనిలో భాగంగా ఓఎన్జిసి సంస్థ 26 వసతిగృహాల్లో కనీస అవసరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారన్నారు. అదేవిధంగా కాకినాడ సీ పోర్ట్ యునైటెడ్ పోర్ట్ సంస్థలు 84 లక్షల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రులకు కావలసిన వెంటిలేటర్స్ సరఫరాకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వీటి వలన ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంటూ అత్యవసర చికత్స పొందుతున్న రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదే విధంగా రిలయన్స్ సంస్థ 25 లక్షల రూపాలయలతో 332 వసతిగృహాల్లో సీలింగ్ ఫ్యాన్స్, ప్లాస్టిక్ కుర్చీలు ఇవ్వడానికి ముందుకు వచ్చాయన్నారు. వేదాంత సంస్థ ద్వారా 10 లక్షల రూపాయలతో ట్యూబ్ లైట్లు, స్టౌవ్‌లు అన్ని వసతిగృహాలకు ఇవ్వడానికి ముందుకు వచ్చాయన్నారు. కోరమండల్ సంస్థ 10 లక్షల రూపాయలతో వసతిగృహాల్లో వచ్చే సాధారణ రిపేర్లు చేయడానికి ముందుకు వచ్చాయన్నారు. అదే విధంగా సర్వరాయ బాటిలింగ్ యూనిట్, ఏపీ పేపర్ మిల్, పవర్ గ్రిడ్ కార్పోరేషన్, రాక్స్ సిరామిక్స్, అపర్ణ, పారీసుగర్స్, టేకి సంస్థలు తమ సంస్థల ద్వారా హాస్టల్లో గుర్తించిన కనీస అవసరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చాయని కలెక్టరు తెలిపారు. జిల్లాలో వున్న ఏడు రెవెన్యూ డివిజనల్ అధికారుల పరిధిలో ఆయా సంస్థలు ఇచ్చే సౌకర్యాలను ఆయా డివిజన్ పరిధిలో వుంచడం జరుగుతుందన్నారు. అక్కడ నుండి సంబంధిత వసతిగృహాలకు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయనున్నామన్నారు. వీటిని సాంఘిక సంక్షేమ శాఖ పర్యవేక్షణ చేస్తుందన్నారు.

ఈ సమావేశంలో జేసీ - 2 రాజకుమారి, సీపివో కె.వి.కె.రత్నబాబు, సోషల్ వేల్ఫేర్ డీడీ శోభారాణి, పరిశ్రమలు శాఖ జనరల్ మేనేజరు బి.శ్రీనివాసరావు, ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డిప్యూటీ కమీషన్ ఆఫ్ లేబర్, 32 సంస్థలకు సంబంధిచిన ప్రతినిధులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)